

గౌతంనగర్‌లో మర్రి రాజశేఖర్‌రెడ్డికి మద్దతుగా బుల్లెట్‌పై ప్రచారం నిర్వహిస్తున్న సర్కిల్ ఎన్నికల ఇన్‌చార్జి జితేందర్‌రెడ్డి



అల్వాల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మర్రి మమతారెడ్డి, కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి



పార్టీలోకి యువకుడిని ఆహ్వానిస్తున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి



ఓల్డ్ నేరెడ్‌మెట్‌లో మర్రి మమతారెడ్డి

కారు గుర్తుకు ఓటువేసి ఆశీర్వదించండి

మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి



మర్రి రాజశేఖర్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ..



మాట్లాడుతున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్: ఓటు వేసి ఆశీర్వదించండి.. మల్కాజిగిరి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన అల్వాల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన సమావేశాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అల్వాల్ డివిజన్‌లో మర్రి రాజశేఖర్‌రెడ్డి సతీమణి మర్రి మమతారెడ్డి, స్థానిక కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. గౌతంనగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మర్రి రాజశేఖర్‌రెడ్డికి మద్దతుగా మల్కాజిగిరి సర్కిల్ ఎన్నికల ఇన్‌చార్జి ఆర్.జితేందర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు.

బీఆర్ఎస్‌కు మద్దతుగా జోరుగా ప్రచారం..

మల్కాజిగిరి: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్లలో బీఆర్ఎస్‌కు మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు జోరుగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డితో పాటు ఆయన సతీమణి మర్రి మమతారెడ్డి, ఎంబీసీ ఛైర్మన్ నందికంటి శ్రీధర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు శంభీపూర్ రాజు, పార్టీ కార్పొరేటర్లు సునీతాయాదవ్, మీనారెడ్డి, మురుగేష్‌తో పాటు జేఏసీ నాయకులు వెంకన్న, కాటంరాజుతో పాటు డివిజన్ అధ్యక్షులు ప్రచారాన్ని ముందుండి నడిపిస్తున్నారు. ఓల్డ్ నేరెడ్‌మెట్‌లో మర్రి మమతారెడ్డి, ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ వెంకటేశ్వర నగర్‌లో మర్రి రాజశేఖర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. పలువురు పార్టీలో చేరారు.



అల్వాల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి



మర్రి రాజశేఖర్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్న మహిళలు

జనం కోసమే రాజకీయాల్లో ఉన్నా..

బీజేపీ మల్కాజిగిరి అభ్యర్థి రాంచందర్‌రావు



ఓల్డ్ నేరెడ్‌మెట్‌లో ప్రచారం చేస్తున్న రాంచందర్‌రావు

మల్కాజిగిరి: మల్కాజిగిరి అసెంబ్లీకి జరిగే ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇవ్వాలని పార్టీ అభ్యర్థి రాంచందర్‌రావు విజ్ఞప్తి చేశారు. ఓల్డ్ మల్కాజిగిరి ప్రాంతంలో కార్పొరేటర్ శ్రవణ్‌తో కలిసి ప్రచారం నిర్వహించిన రాంచందర్‌రావు మాట్లాడుతూ కంటోన్మెంట్‌లో భాగంగా ఉన్నప్పుడు టీడీపీకి, నియోజకవర్గం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు అవకాశం ఇచ్చారని, ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థిలా కుటుంబసభ్యుల కోసం రాజకీయాల్లో లేనని, జనం కోసమే రాజకీయాల్లో ఉన్నానన్నారు. మల్కాజిగిరిలో నిజమైన అభివృద్ధిని చేసి చూపిస్తానని, ప్రజలు విజ్ఞత ఓటు వేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బాలలింగం, పార్టీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు. అనంతరం బాలాంజనేయస్వామి దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు.

ఇంటింటి ప్రచారంలో సీపీఐ నేతలు



బోడుప్పల్: 12వ డివిజన్ పరిధి ఇందిరానగర్ కాలనీలో గురువారం కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ బొమ్మక్ కళ్యాణ్‌కుమార్‌తో కలిసి సీపీఐ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో, ఆరు గ్యారెంటీలతో కరపత్రాలను పంపిణీ చేశారు. మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. సీపీఐ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్, లక్ష్మి, యాదమ్మ, స్వరూప, మాధవి పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం



బోడుప్పల్: కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు పనిచేద్దామని బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి అన్నారు. బోడుప్పల్ 5వ డివిజన్ పరిధిలోని భీంరెడ్డినగర్ కాలనీలో గురువారం మాజీ సర్పంచ్, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వజ్రేష్ యాదవ్ సతీమణి తోటకూర లక్ష్మితో కలిసి గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. మంత్రి మల్లారెడ్డి ఓడిపోతామనే భయంతో ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు వారు ఆరోపించారు. మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపిద్దామని పిలుపునిచ్చారు. మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఉట్కూరి శారద, నాయకులు సింగిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సింగిరెడ్డి రాజిరెడ్డి, ఉప్పుగళ్ల ప్రశాంత్ పాల్గొన్నారు.

గౌతంనగర్‌ను దత్తత తీసుకుంటా..



బోడుప్పల్: 13వ డివిజన్ పరిధిలోని గౌతంనగర్‌ను దత్తత తీసుకుని అన్ని రకాల మౌలిక వసతులతో అభివృద్ధి చేస్తామని మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. దేవేందర్‌నగర్ కాలనీలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌతంనగర్ కాలనీలో ప్లాట్‌లు ఉన్న వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించి ఇంటి నంబర్లు వచ్చే విధంగా ప్రయత్నిస్తానన్నారు. గుట్టపై భూకబ్జాదారులు ఉన్నారని, వారిని అంతం చేయడానికి దేవుడు మల్లారెడ్డిని పంపించాడన్నారు. రాపోలు రాములు, దానగల్ల యాదగిరి ఇక్కడ అమ్మిన ప్లాట్‌లను అమ్మి పేదలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఇక నుంచి వారి ఆటలు సాగవన్నారు. మేయర్ సామల బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, గౌతంనగర్ కాలనీ అధ్యక్షులు బి.దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి గఫార్, సారయ్య, వెంకటేశ్, ముత్యాలు, అంజయ్య, సాయిలు పాల్గొన్నారు.

సేవా రాజకీయాలు రావాలి



ఉప్పల్: ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ జన్మదినం సందర్భంగా ఉప్పల్ బీఎస్పీ అభ్యర్థి సుంకరి నరేష్ తన ప్రత్యేకత చాటుకున్నారు. తన అవయవాలను దానం చేస్తానని జీవన్‌దాన్ కార్యాలయంలో హామీ పత్రంపై సంతకం చేసి అందజేశారు. ఆయనతో పాటు పార్టీ అభిమానులు సైతం పెద్దఎత్తున అవయవదానాలు చేయనున్నట్లు సంతకాలు చేసి అందజేశారు. మానవత్వం అంటే బతికున్నప్పుడు సేవ చేయడమే.. కాదు మనిషి చనిపోయిన తర్వాత కూడా మరొకరికి బతుకునిచ్చే గొప్ప కార్యక్రమం అవయవ దానం అని నరేష్ అన్నారు.

ఆర్‌వో కార్యాలయంలో అభ్యర్థి నిరసన



ఉప్పల్: ఉప్పల్ రిటర్నింగ్ కార్యాలయంలో స్వతంత్ర అభ్యర్థి ఆడెపు గోవర్ధన్ అధికారుల తీరుపై నిరసనకు దిగారు. ఉప్పల్ కార్యాలయ ఎన్నికల అధికారులు తనను ప్రచారం చేయనీయకుండా వేధింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల నిబంధనలపై సరైన సమాచారం ఇవ్వకుండా మాట దాట వేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయ్యప్ప దీక్షలో ఉండి కూడా భిక్ష చేయకుండా సాయంత్రం వరకు అభ్యర్థి ఉప్పల్ రిటర్నింగ్ కార్యాలయంలో దీక్షను చేపట్టారు. ఎన్నికల నిబంధనలపై క్లారిటీ ఇచ్చే వరకు దీక్షను విరమించేది లేదన్నారు.

ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు



కాప్రా: ప్రభుత్వ, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూములను ఆక్రమించాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని కాప్రా మండల తహసీల్దార్ ఎండీ మతిన్ హెచ్చరించారు. కాప్రాలోని సర్వే నంబర్ 151లో ప్రభుత్వ స్థలమని రెవెన్యూ అధికారులు గురువారం బోర్డును ఏర్పాటు చేశారు. 141, 151, 153లోని కస్టోడియన్ ల్యాండ్‌ను రాత్రి వేళల్లో చదును చేస్తూ ఆక్రమించేందుకు ప్రయత్నించారు. రెవెన్యూ అధికారులు బుధవారం అడ్డుకున్నారు. స్థలాన్ని ఆక్రమించాలని చూసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించాలని చూస్తే ఎంతటివారినైనా చట్టరీత్యా చర్యలు తప్పవని అన్నారు.

క్రీడల్లో రాక్‌వుడ్స్ విద్యార్థుల ప్రతిభ



ఉప్పల్: ఉప్పల్ విజయపురి కాలనీ రాక్‌వుడ్స్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి తాంగ్‌తా క్రీడల్లో విశేష ప్రతిభ కనబర్చారు. దీంతో పాటు పలువురు విద్యార్థుల జాతీయస్థాయికి ఎంపికయ్యారు. మహబూబాద్ జిల్లా ఎల్లికుదురు మండలంలో జరిగిన రాష్ట్రస్థాయి తాంగతా క్రీడల్లో స్వర్ణ, రజత పథకాలను సాధించారు. రఫి, శశాంక్‌రెడ్డి, దినేష్ విద్యార్థులకు రజత పతకం, రిషిత్‌రెడ్డి కాంస్యం గెలుపొందడంతో పాటు తాంగ్‌తా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు రాక్‌వుడ్స్ విద్యాసంస్థల చైర్మన్ రామానాయుడు తెలిపారు. కార్యక్రమంలో సీఈవో సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపల్ దీప తదితరులు పాల్గొన్నారు.

నేను చేసిన అభివృద్ధే గెలిపిస్తుంది

మాజీ ఎమ్మెల్యే, ఉప్పల్ బీజేపీ అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్



ప్రకాష్ జవదేకర్‌ను సన్మానిస్తున్న కార్పొరేటర్ చేతన



హెచ్‌బీకాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ ఉప్పల్ అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

కుషాయిగూడ: గతంలో నేను ఉప్పల్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధే తిరిగి గెలిపిస్తుందని మాజీ ఎమ్మెల్యే, ఉప్పల్ బీజేపీ అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ, చర్లపల్లి డివిజన్‌లలో ప్రచారం నిర్వహించారు. హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలనగర్, వెంకటేశ్వరనగర్ కాలనీ, లక్ష్మీనగర్ కాలనీల్లో పర్యటించి ప్రచారం చేశారు. కుషాయిగూడ హోల్‌సేల్ కూరగాయాల మార్కెట్ ప్రతినిధులను కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వసాయంతో ఉప్పల్ నియోజకవర్గంలో రూ.వేల కోట్లతో అభివృద్ధి చేపట్టానన్నారు. చర్లపల్లి రైల్వే టర్మినల్, ఉప్పల్‌లో స్కైవే నిర్మాణాలు తన హయాంలో తీసుకువచ్చినవే అన్నారు. బీజేపీ నేతలు ఎనుముల మహేష్, మునిగంటి రాంప్రదీప్, పోలాస రమేశ్, బ్రహ్మచారి, డీఎల్ ప్రసాద్, సమ్మని మురళిచారి, ఆనంద్‌గౌడ్, వెంకులు, చల్లా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ విజయం ఖాయం

ఉప్పల్: తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఎన్నికల ఇన్‌చార్జి, కేంద్ర మాజీ మంత్రి ప్రకాష్ జవదేకర్ గురువారం రామంతాపూర్ గోకుల్‌నగర్‌లోని కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ నివాసానికి విచ్చేసి ఉప్పల్ నియోజకవర్గంలో బీజేపీ ప్రచారం గురించి తెలుసుకున్నారు. బీజేపీ విజయం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి బాలచందర్, డివిజన్ అధ్యక్షుడు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

అందరివాడిని.. ఆదరించండి

ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి





పాదయాత్రలో ఓటు వేయాలని అడుగుతున్న ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని సాయికృష్ణనగర్, కేసీఆర్ నగర్, శ్రీనగర్ కాలనీ, శ్రీరామకాలనీ, గాంధీనగర్, రాజేంద్ర నగర్, నేతాజీనగర్, అరవింద్‌నగర్ కాలనీ, టీవీ కాలనీలో ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి గురువారం విస్తృతంగా పాదయాత్ర నిర్వహించి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఈ డివిజన్‌కు గతంలో కార్పొరేటర్‌గా పనిచేసి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని, ఇక్కడికి ప్రజలందరికీ సుపరిచితుడనని మీ అందరి వాడినని నన్ను ఆదరించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మహ్మద్ రఫీక్, మురళీగౌడ్, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మసిముక్కల సైదయ్య యాదవ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

మల్లాపూర్: ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి గురువారం నాచారం డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శాంతి గార్డెన్, ఇంద్రానగర్, రాఘవేంద్రనగర్, అన్నపూర్ణకాలనీలో ఇంటింటికీ తిరుగుతూ తనను ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదల బతుకులు బాగుపడతాయని, ఇళ్లు లేని నిరుపేదలకు ఇంటిని నిర్మించి ఇస్తారని, అర్హులందరికీ అన్ని సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు.

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

కాప్రా: రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఈ సారి ఎలాగైనా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ప్రజలు గట్టిగా కోరుకుంటున్నారని కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి అన్నారు. గురువారం కాప్రా డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ గ్యారంటీ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్‌కు ఓటు వేసి పరమేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నేతలు పాల్గొన్నారు.



హెచ్‌బీకాలనీలో గ్యార్మీ షరీఫ్ ఉత్సవాల్లో..

కాంగ్రెస్ హయంలోనే మైనారిటి సంక్షేమానికి పెద్దపీట

కుషాయిగూడ: కాంగ్రెస్ హయంలోనే మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేసిందని ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారం భాగంగా ఆయన మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ వెంకటేశ్వరనగర్ కాలనీలో ప్రచారం నిర్వహించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాలను వివరిస్తూ ఆరు గ్యారంటీల తాజా మ్యానిఫెస్టోపై ప్రజలకు వివరిస్తూ ప్రచారం సాగారు. చెయ్యి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే హెచ్‌బీకాలనీలో నిర్వహించిన గ్యార్మీ షరీఫ్ ఉత్సవాల్లో పాల్గొని మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. ఈ సారి ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి గెలిపిస్తే మీకు అందుబాటులో ఉంటూ ముస్లింల సంక్షేమానికి పాటుపడతానన్నారు.



కాప్రాలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ స్వర్ణరాజ్ తదితరులు



నాచారం డివిజన్‌లో మందముల పరమేశ్వర్‌రెడ్డి ప్రచారం

ఒక్క అవకాశం ఇవ్వండి.. పనితీరు చూపిస్తా

ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



ఏఎస్‌రావునగర్‌లో బండారి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం

కాప్రా: సీఎం కేసీఆర్ నాయకత్వంలో తనకు ప్రజలు ఒక్కసారి అవకాశం ఇస్తే ఉప్పల్ నియోజకవర్గంలో తన పనితీరు ఏమిటో చూపిస్తానని ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో ఆయన ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ఏర్పడక ముందు, ఇప్పటికీ ఎంతో తేడా ఉందని, రాష్ట్రంలో కేసీఆర్‌కు మరోసారి అవకాశం ఇచ్చి హ్యాట్రిక్ సీఎంను చేస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని, సంపూర్ణ మద్దతు తెలిపి తనను గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషరెడ్డి, మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావనీరెడ్డి, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

నాచారంలో బీఎల్ఆర్ పాదయాత్ర

మల్లాపూర్: ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గురువారం నాచారం డివిజన్‌లో పాదయాత్ర చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలుస్తూ బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఒక్క అవకాశం తనకు ఇచ్చి చూడాలని కోరారు.

ఎలక్ట్రికల్ వెల్ఫేర్ అసోసియేషన్ మద్దతు

బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి నాచారం డివిజన్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ సభ్యులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు బీఆర్ఎస్‌లో చేరడంతో వారికి బండారు లక్ష్మారెడ్డి పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు.

ఉనికి కోసమే ప్రతిపక్షాల ఆరాటం

ఉనికి కాపాడుకోవడానికే కాంగ్రెస్, బీజేపీలు పోటీ పడుతున్నాయని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ అన్నారు. గురువారం నాచారం హెచ్ఎంటీ నగర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, సీఎం కేసీఆర్ గెలిచి హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. బండారి లక్ష్మారెడ్డిని గెలిపిస్తే ఉప్పల్ అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో చాలా బాగుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ వస్తే అన్ని సంక్షేమ ఫలాలు దక్కుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో తాడికొండ వీరాంజనేయులు, బొల్లు నరసింహ, బాల్‌రెడ్డి, మక్బుల్ బాయ్, చుక్కల స్వామి తదితరులు పాల్గొన్నారు.



రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్



నాచారం డివిజన్‌లో బండారి లక్ష్మారెడ్డి పాదయాత్ర



నాచారంలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్

లండన్‌లో సందీప్‌రెడ్డి విన్నూత ప్రచారం

నాచారం డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నమలికొండ భూపాల్‌రెడ్డి కుమారుడు బీఆర్ఎస్ రాష్ట్ర యూత్ విభాగం నేత నమలికొండ సందీప్‌రెడ్డి ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మద్దతుగా లండన్‌లోని టవర్ బ్రిడ్జి వద్ద ఓట్ ఫర్ బీఎల్ఆర్ ఫర్ బెటర్ ఉప్పల్ అని విన్నూతంగా ప్రచారం చేశాడు.